TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 65 | 12 సోమవారం అక్టోబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి.. ఇంటర్నెట్‌పై ఆంక్షలు వద్దు: సుప్రీంకోర్టు


- నిరసనల వేళ ఆంక్షలపై దాఖలైన పిటిషన్లపై ప్రత్యేక విచారణ
- ఇంటర్నెట్, మెట్రో సేవలు పునరుద్ధరించామని కోర్టుకు తెలిపిన కేంద్రం

దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో విధించిన కఠిన ఆంక్షలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. శాంతిభద్రతలు లేదా ట్రాఫిక్ సమస్యలుమీక్షించి తొలగించాలని అధికారులను ఆదేశించింది.



‘ఓట్ల చోరీ’ని ఆపాలి...

సుప్రీంకోర్టు వరకు ‘ఇండియా మార్చ్’.. భయపడకుండా రండి




ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టుకు ఫిర్యాదు చేయనున్న విపక్షాలు
సోమవారం సుప్రీంకోర్టుకు మార్చ్ నిర్వహించాలని రాహుల్ గాంధీ పిలుపు
ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్
సీజేఐ అపాయింట్‌మెంట్ కోరుతూ లేఖ రాసినట్లు తెలిపిన ఖర్గే
శాంతియుత నిరసనకారులపై దాడులు జరిగాయని రాహుల్ ఆరోపణ

ప్రభుత్వం భయపడుతోంది..

- సీఈసీకి వ్యతిరేక నిరసనను ప్రభుత్వం తమపైకి మళ్లించుకుంటోందని సీజేపీ ఆరోపణ
- గత 72 గంటల్లో దేశంలో ఎమర్జెన్సీని మించిన అరాచకం చూశామన్న అశుతోష్ రంకా
- మోదీ, అమిత్ షా ఆదేశాలతోనే ఎన్నికల సంఘం పనిచేస్తోందని విమర్శ
- సీజేపీ వ్యవస్థాపకుడి కుటుంబ విషాదంలో ఢిల్లీ పోలీసుల తీరు అమానుషమని వ్యాఖ్య
- తమ పోరాటానికి మద్దతిచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తాము చేస్తున్న శాంతియుత నిరసనలను చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని, అందుకే ఈ పోరాటాన్ని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరా టంగా మార్చుకుందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తీవ్రంగా ఆరోపించింది. ముందస్తు అరెస్టు కింద అదుపులోకి తీసుకున్న తర్వాత విడుదలైన కొన్ని గంటలకే, సీజేపీ సహ కన్వీనర్ అశుతోష్ రంకా ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు.

...మిగతా 2 లో...



అందుకే సీఈసీపై పోరాటాన్ని తమపైకి మళ్లించుకుంది: సీజేపీ

సీఈసీపై పోరు...

దా పడిన రాహుల్ గాంధీ గోవా పర్యటన!

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్షాల నిరసనలు
- ఢిల్లీ ఆందోళనల్లో పాల్గొనాలని రాహుల్ గాంధీ నిర్ణయం
- ప్రస్తుతానికి వాయిదా పడిన గోవా పర్యటన
- రాహుల్ పర్యటన వాయిదాపై గోవా కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన గోవా పర్యటనను వాయిదా వేసుకునే అవకాశం ఉంది. కేంద్ర ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్షాలు తలపెట్టిన ఆందోళనల్లో పాల్గొనేందుకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. వచ్చే వారం ఢిల్లీలో జరగనున్న ఈ నిరసన కార్యక్రమాల్లో ఆయన పాలుపంచుకోవాల్సి ఉన్నందున, గోవా పర్యటనను రీషెడ్యూల్ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.



ఎమర్జెన్సీ గురించి రాహుల్ ముందు నేర్చుకోవాలి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

- ఇప్పుడున్నది ఎమర్జెన్సీ కాదు, ముందు జాగ్రత్త చర్యలేనన్న కిషన్ రెడ్డి
- ప్రజాస్వామ్యంపై పాఠాలు చెప్పే అర్హత కాంగ్రెస్‌కు లేదని విమర్శ
- తెలంగాణకు వచ్చి చూడాలంటూ రాహుల్ గాంధీకి సవాల్
- బీజేపీ కార్యక్రమాలను రేవంత్ సర్కార్ అడ్డుకుంటోందని ఆరోపణ
- దేశంలో అశాంతికి కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని వ్యాఖ్య

నిజమైన ఎమర్జెన్సీ అంటే ఏమిటో, ఆ సమయంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డారో రాహుల్ గాంధీ ముందుగా తెలుసుకోవాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హితవు పలికారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష బీజేపీని ఎలా అణచివేస్తోందో స్వయంగా చూడటానికి రావాలని ఆయన రాహులను ఆహ్వానించారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలను, 1975లో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీతో విపక్షాలు పోల్చడంపై కిషన్ రెడ్డి స్పందించారు. ...మిగతా 2 లో...



సిరిసిల్ల జేఎన్టీయూ విద్యార్థుల సమస్యలపై రేవంత్ రెడ్డికి కేటీఆర్ విజ్ఞప్తి



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.2021లో రూ.402 కోట్ల పరిపాలనా అనుమతులతో మంజూరైన జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణం ఇప్పటికీ పెండింగ్‌లో ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. మండేపల్లి గ్రామంలో 20 ఎకరాల భూమిని కేటాయించినప్పటికీ, నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో కళాశాల ప్రస్తుతం అగ్రహా రంలోని డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తాత్కాలికంగా కొనసాగుతోందని తెలిపారు. కళాశాలను ప్రస్తుత ప్రాంగణం నుంచి మరో ప్రైవేటు భవనానికి తరలించే ప్రతి పాదనలు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని పేర్కొ న్నారు.ఇప్పటికే ఉన్న తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదు పాయాలు నిరుపయోగం కాకుండా చూడాలని సూచించారు. ...మిగతా 2 లో...

హైదరాబాద్ డ్రగ్స్‌కు మూలం గోవానే

రేవంత్ సంచలన ఆరోపణ

- గోవాలో రేవంత్ రెడ్డి పర్యటన
- సీఎం ప్రమోద్ సావంత్ లక్ష్యంగా ఆరోపణలు
- ఆయన ప్రమోద్ సావంత్ కాదు, ప్రాపర్టీ సావంత్ అని విమర్శ
- హైదరాబాద్‌లో పట్టుబడిన డ్రగ్స్‌కు మూలం గోవానేనని ఆరోపణ
- భూములను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని మండిపాటు
- గోవాను కాపాడుకోవడానికి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పిలుపు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గోవాలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గోవాను డ్రగ్స్‌కు అడ్డాగా మార్చారని, ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కాదు, భూములు కబ్జా చేస్తున్న 'ప్రాపర్టీ సావంత్' అని ఆయన పదునైన విమర్శలు చేశారు. గోవాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'గోయ్ రాఖోన్న్' (సేవ్ గోవా) యాత్రలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.బీజేపీ పాలనలో గోవా యువత నిరుద్యోగంతో నిరాశకు లోనవుతున్నారని, ప్రమాదకరమైన మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. "హైదరాబాద్‌లో పట్టుబడుతున్న డ్రగ్స్‌కు మూలాలు గోవాలోనే ఉన్నాయి. అక్కడి నుంచే దేశంలోని ప్రధాన నగరాం డ్రగ్స్‌కు ప్రధాన కేంద్రంగా మారిందని ఆయన తెలిపారు.గోవా సీఎం ప్రమోద్ సావంత్‌పై విమర్శలు కొనసాగిస్తూ, తని, బీజేపీ ప్రభుత్వం స్థానిక ప్రజల పట్ల తీవ్ర వివక్ష చూపుతోందని మండిపడ్డారు.రెండుసార్లు బీజేపీని నమ్మి గోవా ప్రజలు మోసపోయారని రేవంత్ అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును, యువతను కాపాడుకోవాలంటే బీజేపీ అస్తవ్యస్త పాలనకు చరమగీతం పాడాలని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.



చెన్నైలో కొత్త మెట్రోకు పచజెండా..

చె

- చెన్నై మెట్రో ఫేజ్ 2లో కీలకమైన పూనమల్లి-వడపళని మార్గం ప్రారంభం
- జెండా ఊపి రైలును ప్రారంభించి ప్రధాని మోదీ, సీఎం విజయ్
- కొత్త మెట్రో రైలులో కలిసి ప్రయాణించిన ఇరువురు నేతలు
- సుమారు రూ.4,900 కోట్ల వ్యయంతో 15 కిలోమీటర్ల మేర ఈ మార్గం నిర్మాణం
- పశ్చిమ శివార్ల నుంచి నగర కేంద్రానికి తగ్గనున్న ప్రయాణ సమయం

చెన్నై మహానగరంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది. చెన్నై మెట్రో రైల్ ఫేజ్ 2లో భాగంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పూనమల్లి–వడపళని మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేడు కలిసి ప్రారంభించారు. పోరూర్ బైపాస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఇరువురు నేతలు జెండా ఊపి తొలి రైలు సర్వీసును ప్రారంభించారు. అనంతరం కొత్త మెట్రో రైలులో కలిసి ప్రయాణించి, అందులోని సౌకర్యాలను పరిశీలించారు. కారిడార్ 4లో భాగంగా సుమారు రూ.4,900 కోట్ల అత్యాధునిక సాంకేతికతను వినియోగించారు. ముఖ్యంగా, కొన్నిచోట్ల డబుల్ డెక్కర్ సెక్షన్‌ను నిర్మించడం ఈ మార్గం ప్రత్యేకత. అంతేకాకుండా భవిష్యత్తులో డ్రైవర్ అవసరం లేకుండానే రైళ్లను నడిపేందుకు వీలుగా ఆధునిక సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది రైళ్ల రాకపోకలలో కచ్చితత్వాన్ని, భద్రతను పెంచుతుంది.ఈ కొత్త మెట్రో కారిడార్ అందుబాటులోకి రావడంతో చెన్నై పశ్చిమ శివారు ప్రాంతాలైన పూనమల్లి వంటి ఏరియాల నుంచి వడపళని వంటి నగర కేంద్ర ప్రాంతాలకు ప్రయాణం సులభతరం కానుంది. రోజూ ప్రయాణించే వేలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసిన వెంటనే ఈ మార్గంలో ప్రయాణికుల కోసం సాధారణ సర్వీసులను కూడా ప్రారంభించారు. తమిళనాడు పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పలు ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ఈ కొత్త మెట్రో లైన్ చెన్నై నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

ఆశా కార్యకర్తలపై అధికారుల వేధింపులు ఆపాలి

-- రూ.18 వేల స్థిర వేతనం చెల్లించాలి.. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతాం

-- సీఐటీయూ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ డిమాండ్

వార్త దీపిక న్యూస్ :

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలపై పని భారం తగ్గించాలని, వారిని వేధింపులకు గురిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలు నిరంతరం పని ఒత్తిడికి గురవుతూ మానసికంగా కుంగిపోతున్నారని, దీనివల్ల అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆశా కార్యకర్తలతో అధికారులు అధిక పనులు చేయించడంతో పాటు, వివిధ రకాలుగా ఒత్తిడి తీసుకువస్తున్నారని రాజశేఖర్ ఆరోపించారు. ముఖ్యంగా గర్భిణులకు సంబంధించిన నమోదు, పర్యవేక్షణ తదితర పనుల విషయంలో అనవసరమైన ఒత్తిళ్లు, వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల వల్ల ఆశా కార్యకర్తలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. ఇటీవలి కాలంలో మరణిస్తున్న ఆశా కార్యకర్తల విషయంలోనూ పని భారం, మానసిక ఒత్తిడి వంటి అంశాలను విస్మరించకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని రాజశేఖర్ తెలిపారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ఆరోగ్య కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆశా కార్యకర్తలు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల అమలులోనూ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని వివరించారు. ఇంతటి ప్రాధాన్యమైన సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.18 వేల స్థిర వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.



-- ఎన్నికల విధులు నిర్వహించినా పారితోషికం చెల్లించరా?

ఎన్నికల సమయంలో ఓటరు జాబితాల సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి అధికారులుగానూ ఆశా కార్యకర్తలు విధులు నిర్వహిస్తున్నారని రాజశేఖర్ పేర్కొన్నారు. అదనపు బాధ్యతలు అప్పగిస్తు న్న అధికారులు, ఆ పనులకు సంబంధించిన పారితోషికం చెల్లించే విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బిల్లులు చేయకుండా నిలిపివేస్తామని చెప్పడం ద్వారా కార్మికు లను మరింత మానసిక ఆందోళన కు గురిచేస్తున్నారని విమర్శించారు. ఆశా కార్యకర్తలు చేసిన పనికి తగిన గుర్తింపు, పారితోషికం అందించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు.వేధింపులు ఆపకపోతే పోరాటం తప్పదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశా కార్యకర్తలపై జరుగుతున్న వేధింపులను అరికట్టాలని, పని భారం తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాజశేఖర్ కోరారు. కార్మికులను వేధిస్తున్న అధికారులపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆశా కార్య కర్తలకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, వారికి ఇచ్చిన హామీలను అమలు చేసి రూ.18 వేల స్థిర వేతనం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే, వారందరినీ ఐక్యం చేసి బాలానగర్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎదుట ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని ఐలాపురం రాజశేఖర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఆశా కార్యకర్తల హక్కుల సాధన కోసం సీఐటీయు ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

‘ఓట్ల చోరీ’ని ఆపాలి...

మొదటిపేజీ తరువాయి

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా దేశంలో గందరగోళం, భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. సీజేఐ అపాయింట్‌మెంట్ కోరుతూ తాను, రాహుల్ గాంధీ లేఖలు రాసినట్లు ఖర్గే వెల్లడించారు. సోమవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య సమయం కోరినట్లు తెలిపారు.శనివారం ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలిపిన యువతపై పోలీసులు, బీజేపీ గూండాలు దాడి చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. నరేంద్ర మోదీ, అమిత్ షా, అజిత్ దోవల్, మోహన్ భగవత్ వంటి వారు భారత ప్రజల గొంతు నొక్కలేరని, వారి పిరికిపంద చర్యలకు భయపడేది లేదని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మార్చ్‌లో యువత, ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజ బృందాలు, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రభుత్వం భయపడుతోంది..

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా అశుతోష్ రంకా మాట్లాడుతూ, “గత 72 గంటల్లో దేశం తీవ్రమైన అరాచక పాలనను చూసింది. నిర్దేశిత ప్రాంతంలో శాంతియుతంగా నిరసన తెలియజేయాలనుకున్న వేలాది మందిని దేశవ్యాప్తంగా అదుపులోకి తీసుకున్నారు. నిన్న మమ్మల్ని విమానం నుంచి కిడ్నాప్ చేసినంత పని చేశారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, మేము మా తల్లిదండ్రుల నుంచి విన్న 1975 ఎమర్జెన్సీ కథలను కూడా ఈ 72 గంటల పరిణామాలు మించిపోయాయి” అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా వల్లే ఈ దుస్థితి దాపురించిందని ఆయన ఆరోపించారు. “ఒక విషయం స్పష్టమైంది. ఎన్నికల సంఘం, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రారంభమైన ఈ పోరాటాన్ని ప్రధాని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంగా మార్చారు” అని ఆయన పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ఎన్నికల సంఘం, పూర్తిగా ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాల కనుసన్నల్లోనే పనిచేస్తోందని, కేవలం బీజేపీని ఎన్నికల్లో గెలిపించడమే లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కుటుంబంలో జరిగిన విషాదం పట్ల ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై అశుతోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అభిజీత్ నాయనమ్మ మరణవార్త తెలిసినప్పుడు కూడా ఢిల్లీ పోలీసులు అత్యంత అమానవీయంగా ప్రవర్తించారని, కెమెరాలు, మైక్రోఫోన్లతో వచ్చి ఆ విషాదాన్ని కూడా ఒక ప్రదర్శనగా మార్చడానికి ప్రయత్నించారని ఆరోపించారు. “తన తల్లిదండ్రులు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని, వారికి సులభంగా ఆందోళన కలుగుతుందని, అందుకే తన కజిన్‌తో మాట్లాడనివ్వాలని అభిజీత్ వేడుకున్నా ఢిల్లీ పోలీసులు కనికరించలేదు” అని రంకా తెలిపారు.తాను తన నాయనమ్మ అంత్యక్రియల కోసం మహారాష్ట్రలోని సొంత ఊరికి వెళుతున్నానని, అయితే సీజేపీ వెనక్కి తగ్గదని, బెదిరింపులకు భయపడదని అభిజీత్ దిప్కే స్పష్టం చేశారు. అభిజీత్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో తామంతా అతడికి అండగా నిలుస్తామని రంకా అన్నారు.ఈ పోరాటంలో తమకు మద్దతుగా నిలిచిన ప్రతిపక్ష నేతలకు సీజేపీ కృతజ్ఞతలు తెలిపింది. “నలుగురు మాజీ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ, మాణిక్ సర్కార్, పినరయి విజయన్ వీధుల్లోకి వచ్చి యువతతో కలిసి నిలబడటం ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి వారు చేస్తున్న పోరాటానికి నిదర్శనం. వారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు” అని రంకా పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ వంటి వామపక్ష విద్యార్థి సంఘాల సభ్యులను కూడా పోలీసులు అత్యంత క్రూరంగా అదుపులోకి తీసుకున్నారని ఆయన ఆరోపించారు. “ఈ పోరాటం ఇప్పుడే మొదలైంది. దీనిని ఒక యుద్ధంగా మార్చినందుకు ప్రభుత్వం సిగ్గుపడాలి” అని ఆయన వ్యాఖ్యానించారు.

ఎమర్జెన్సీ గురించి రాహుల్ ముందు నేర్చుకోవాలి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఇవి ఎమర్జెన్సీ కాదని, దేశంలో అశాంతి సృష్టించేందుకు కొన్ని దేశ వ్యతిరేక, అంతర్జాతీయ శక్తులు ప్రయత్నిస్తున్నాయని, అందుకే ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. విపక్షాలు లేనిపోని సమస్యలను సృష్టించి వ్యవస్థను దెబ్బతీయాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యం పేరుతో కాంగ్రెస్ పార్టీ తమకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. “1975లో కాంగ్రెస్ వేలాది మందిని జైళ్లలో పెట్టింది, మీడియాపై నిషేధం విధించింది, పౌరుల హక్కులను కాలరాసింది” అని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో తాము శాంతియుతంగా కార్యక్రమాలు చేయాలన్నా హైకోర్టు అనుమతి తీసుకోవాల్సి వస్తోందని, ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఎలాంటి ఆంక్షలు విధిస్తోందో రాహుల్ వచ్చి చూడాలని ఆయన అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని బీజేపీ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు ‘సేవా సంకల్ప్ అభియాన్’ నిర్వహిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు సేవ చేయడం, వైద్య శిబిరాలు నిర్వహించడం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వంటివి చేపడుతున్నామని ఆయన వివరించారు.

భరత్ నగర్‌లో పోలీసుల అవగాహన సదస్సు

-- కాలనీ సమస్యలపై సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటాం: పోలీసు అధికారులు

వార్త దీపిక న్యూస్ :

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. భరత్ నగర్‌లోని శ్రీ పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ పి. నరేష్ రెడ్డి, వలయ ఇన్‌స్పెక్టర్ డి. స్వామి గౌడ్, ఇన్‌చార్జి ఉప పరిశీలకుడు తుకారాం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి నుంచి కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోకి భరత్ నగర్ ప్రాంతం మారిన నేపథ్యంలో పోలీసు అధికారులకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, స్థానిక ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, స్థానిక సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ సహకారం అందించాలని కోరారు. కాలనీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి భరత్ నగర్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన కాలనీ వాసులు, వాటిపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని కోరారు. కాలనీలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు పోలీసు శాఖకు, ప్రజలకు మధ్య పరస్పర సహకారం అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించడం, సమస్యలు ఎదురైనప్పుడు పోలీసులను సంప్రదించడం, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావడం వంటి అంశాలపై సదస్సు ప్రాధాన్యత సంతరించుకుంది. పోలీసు అధికారులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు ఒకే వేదికపై సమావేశమై స్థానిక పరిస్థితులపై చర్చించడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. సంక్షేమ సంఘం, దేవాలయ కమిటీ సభ్యుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం, దేవాలయ కమిటీ ప్రతినిధులు సూర్యనారాయణ మూర్తి, నాగేశ్వర్ రావు, బాబు, నరేష్ కుమార్, మధు, వెంకటేష్ యాదవ్, అశోక్ ముది, అనూష, శ్రీదేవి, రాజ్ శ్రీనివాస్, వెంకటేష్, విజయ్ కుమార్, శారద, చందు యాదవ్, భిక్షపతి గౌడ్, సత్యనారాయణ, రాంబాబు, వేణుగోపాల్, సాయి రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ ప్రజలకు పోలీసు శాఖకు మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావడానికి, స్థానిక సమస్యల పరిష్కారానికి ఇటువంటి అవగాహన సదస్సులు దోహదపడతాయని కాలనీ వాసులు ఆశాభావం వ్యక్తం చేశారు.



ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి.. ఇంటర్నెట్‌పై ఆంక్షలు వద్దు: సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

మెట్రో, రైల్వే సేవలను యథాతథంగా కొనసాగించాలని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప వాటిని నిలిపివేయరాదని నేడు జరిగిన ప్రత్యేక విచారణలో స్పష్టం చేసింది.ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు సంబంధించిన డిమాండ్లతో నిన్న ఢిల్లీలో జరిగిన నిరసనల సందర్భంగా అధికారులు భారీ ఆంక్షలు విధించారు. పలు మెట్రో స్టేషన్లను మూసివేయడం, నిరసనకారులను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టింది.ఈ సందర్భంగా ధర్మాసనం పలు కీలకమైన మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. చట్టబద్ధమైన నిబంధనలకు లోబడి ప్రజలు, వాహనాల స్వేచ్ఛాయుత రాకపోకలకు అనుమతించాలని స్పష్టం చేసింది. చట్ట ప్రకారం కాకుండా ఇంటర్నెట్ సేవలకు ఎలాంటి అంతరాయం కలిగించరాదని తేల్చి చెప్పింది. నిర్దిష్ట ప్రాంతాల్లో ఆంక్షలు విధించిన చోట మినహా, శాంతియుతంగా సమావేశమయ్యే వారిని అక్రమంగా నిర్బంధించకూడదని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన వాదనలు వినిపించింది. ఢిల్లీలో ఇంటర్నెట్ సేవలను ఇప్పటికే పునరుద్ధరించామని, మెట్రో కార్యకలాపాలు కూడా పూర్తిగా సాధారణ స్థితికి వచ్చాయని కోర్టుకు తెలియజేసింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, మెట్రో స్టేషన్ల మూసివేతపై వ్యక్తమైన ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని దీనిపై మరిన్ని వివరాలు సమర్పించాలని కోరుతూ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

సిరిసిల్ల జేఎన్టీయూ విద్యార్థుల సమస్యలపై రేవంత్ రెడ్డికి కేటీఆర్ విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో మండేపల్లిలో కేటాయించిన స్థలంలో శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను వేగవంతం చేయాలని, కొత్త క్యాంపస్ పూర్తయ్యే వరకు కళాశాలను ప్రస్తుత ప్రాంగణంలోనే కొనసాగించేందుకు అనుమతించాలని కేటీఆర్ కోరారు. తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకు కళాశాల ప్రస్తుత ప్రాంగణాన్ని ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేయకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించడంలో ఈ కళాశాల కీలకమని కేటీఆర్ పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు.

సీఈసీపై పోరు... దా పడిన రాహుల్ గాంధీ గోవా పర్యటన!

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల ప్రక్రియలోని లోపాలు, ప్రజాస్వామ్య జవాబుదారీతనం వంటి అంశాలపై విపక్ష కూటమి ఈ ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ కీలక సమయంలో రాహుల్ గాంధీ ఢిల్లీలోనే ఉండటం వల్ల విపక్షాల ఐక్యత బలపడుతుందని, పోరాటానికి మరింత ప్రాధాన్యం లభిస్తుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇటీవలి కాలంలో పెద్దగా క్రియాశీలంగా లేని పలువురు విపక్ష నేతలు కూడా ఈ నిరసనల్లో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. వాస్తవానికి, 2027 గోవా అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ పర్యటనను ఖరారు చేశారు. పార్టీ కార్యకర్తలతో సమావేశం, ప్రజలతో మమేకం కావడం, సంస్థాగత బలోపేతం వంటి కార్యక్రమాలు చేపట్టాలని ప్రణాళిక రచించారు. అయితే, రాహుల్ పర్యటన వాయిదాపై గోవా కాంగ్రెస్ నేతల్లో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. కొందరు నేతలు ‘ఓట్ల చోరీ’కి వ్యతిరేకంగా జరుగుతున్న జాతీయ స్థాయి పోరాటానికే ప్రాధాన్యం ఇవ్వాలని అంటుండగా, మరికొందరు రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి రాహుల్ పర్యటన ఎంతో ముఖ్యమని అభిప్రాయపడుతున్నారు. ఢిల్లీలో నిరసనలు ముగిసిన తర్వాత గోవా పర్యటనకు సంబంధించిన కొత్త షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

రొయ్యల పరిశ్రమలో పని చేస్తున్న 2కుటుంబాలకు బియ్యం,నిత్యవసర సరుకులు అందజేత

వార్త దీపిక న్యూస్ :

ఆదివారం ఎస్ హెచ్ ఆర్ ఐ ఏం పీ సీనర్జీ ప్రాజెక్ట్‌లో భాగంగా,బాపట్ల జిల్లాలోని కర్లపాలెం మండలం బిడరిదిబ్బ కమ్యూనిటీకి చెందిన రొయ్యల పరిశ్రమలో పనిచేస్తూ వివిధ ఇబ్బందులను ఎదుర్కొంటున్న రెండు కార్మిక కుటుంబాలకు కమ్యూనిటీ ఆధారిత సహాయ సేవ కింద ఒక నెలకు సరిపడా నిత్యావసర రేషన్ సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా రొయ్యల పరిశ్రమ కార్మికుల భద్రత,సంక్షేమం మరియు మెరుగైన జీవన ప్రమాణాలను ప్రోత్సహించడం మా లక్ష్యం అని ఎస్ ఏ ఆర్ డీ ఎస్ బాపట్ల జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుజిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిడారు దిబ్బ గ్రామ పెద్దలు,కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.



TGTEL/26/A5513
వార్త దీపిక

శివాజీ మహారాజ్ మత నాయకుడు కాదు

మహనీయుల చరిత్రను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దు

చత్రపతి శివాజీ దగ్గర ఉన్నతాధికారులుగా ముస్లింలు పని చేశారు

కులం, మతంతో సంబంధం వద్దు.. రాజ్యంలోని ప్రజల బాగోగులు, రాజ్య భద్రత

చత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప వీరుడు చత్రపతి శివాజీ

బైపాస్ రోడ్డులో చత్రపతి విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి, అక్టోబర్ 11, వార్త దీపిక న్యూస్ :

ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఒక మతానికి పరిమితం చేయడం సరికాదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం బైపాస్ రోడ్డులో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాజ్య భద్రతకు ప్రాధాన్యమిచ్చిన గొప్ప ప్రజా నాయకుడు శివాజీ అని పేర్కొన్నారు. శివాజీ చరిత్రను బీజేపీ రాజకీయ లబ్ధి కోసం వక్రీకరించి ప్రచారం చేస్తోందని ఆరోపించారు. శివాజీ పాలనలో హిందువులతో పాటు ముస్లింలు కూడా ఉన్నారని, దౌలత్ ఖాన్, ముల్లా హైదర్ వంటి ముస్లిం అధికారులు ఉన్నత స్థాయిలో పనిచేశారని ఆయన తెలిపారు. కులమతాలకు అతీతంగా తన రాజ్యంలోని



ప్రజల బాగోగుల కోసం శివాజీ కృషి చేశారని అన్నారు. గొప్ప వీరుడైన శివాజీ ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధతతో పాలన సాగించారని పేర్కొన్నారు. ఒక రాజుగా ముస్లిం పాలకులతో యుద్ధాలు చేశారే తప్ప, ముస్లిం ప్రజలపై దాడులు చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు. రాజ్యాల మధ్య జరిగిన యుద్ధాలకు మతపరమైన అర్థాలు ఆపాదించడం సరికాదని అన్నారు. యువత శివాజీ మహారాజ్ చరిత్రను అధ్యయనం చేసి, ఆయన వీరత్వం, పాలనా దక్షత, ప్రజల పట్ల నిబద్ధతను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

కళాశా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మొహమ్మద్ అస్లాం ఫారోఖి

జహీరాబాద్, అక్టోబర్ 11, వార్త దీపిక న్యూస్ :

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మొహమ్మద్ అస్లాం ఫారోఖి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల జహీరాబాద్ లో విమెన్ ఎంపోర్మెంట్ సెల్ మరియు ఎన్. ఎస్. ఎస్ అధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అస్లాం ఫారోఖి మాట్లాడుతూ " ప్రపంచంలో చాలా పండుగలున్నాయని కానీ పువ్వులతో పూజించే పండుగ బతుకమ్మ పండుగని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లచ్చయ్య, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ నరహరి మూర్తి, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ రాములు, రాజనీతి శాస్త్ర విభాగదీపతి డాక్టర్ సురేందర్, రియాజ్ ఖాన్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జగన్ మోహన్, డి. ప్రీతి, ఆర్. బాలాజీ,ఖి.నాగరాజ్, ఎం.డి. ముజఫర్ ఆలీ, తన్వీర్, పోలీస్ ప్రవీణ్, సిద్ధప్ప, ఆర్ మదన్ , మస్రత్, సత్యనారాయణ, ముబీన్, మైరాజుద్దీన్, భవాని,ఇస్రత్ సుల్తానా, ఇర్ఫాన్ బేగం, జోహా, ఫాతిమా బేగం, ఇస్రాత్ ఉన్నిసా, రానా తబస్సుమ్, వుజైఫా బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఘనంగా పాస్టర్ల దినోత్సవం





రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ అస్మా

సంగారెడ్డి, అక్టోబర్ 11,వార్త దీపిక న్యూస్ :

ఫాస్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మెథడిస్ట్ సెంట్రల్ చర్చి జహీరాబాద్ పాస్టర్ క్రాంతిని తెలంగాణ క్రిస్టియన్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కోఆర్డినేటర్ అస్మా శాలువా, పూలమాలతో పాస్టర్ లను ఘనంగా సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని సమాజానికి పాస్టర్లు అందిస్తున్న అంకితమైన సేవలను ఆమె ప్రశంసించారు. క్రైస్తవ సమాజ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం నుండి నిరంతర మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం ఫాస్టర్లు అస్మాకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ పాస్టర్ల సేవలను గుర్తిస్తుంది. మీ ప్రార్థనలు, మార్గదర్శకత్వం మా సమాజానికి బలమని పాస్టర్లందరికీ అభినందనలు మరియు వారందరూ విజయవంతం కావాలని శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి వైస్ చైర్మన్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అమిత్‌రాజ్, చర్చి సెక్రటరీ సత్యానందం, చర్చి కమిటీ పెద్దలు దేవదాస్, సోలమన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

కొండాపూర్, అక్టోబర్ 11, వార్త దీపిక న్యూస్ :

విద్యుత్ సమస్యలు, అధికారుల నిర్లక్ష్యం, అక్రమ విద్యుత్ సరఫరాపై చర్యలు తీసుకోవాలని ఎస్ ఇ, డిఇ లకు రైతులు వినతి పత్రం అందజేశారు. తొగార్ పల్లి రైతులు మాట్లాడుతూ గ్రామంలో వెంచర్ లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కు త్రీఫేస్ కరెంట్ ఇచ్చారని, ఆ ట్రాన్స్ ఫార్మర్ నుంచి రెండు రోజులు రైతులకు ఇచ్చారు. అయితే "వెంచర్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కి త్రీఫేస్ కరెంట్ ఎలా ఇచ్చారు?" అని రైతులు ప్రశ్నించడం జరిగింది. అలాగే "ఇంకో ట్రాన్స్‌ఫార్మర్ కు కూడా ఆ కరెంట్ కలపండి" అని రైతులు అడిగితే అధికారులు స్పందించడం లేదని అరోపించారు. ?అంతేకాకుండా మా వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ వైర్ ప్రతి 30 నిమిషాలకు ఎగిరిపోతుంది. హెల్పర్ లక్ష్మణ్ ట్రాన్స్‌ఫార్మర్ కలెక్షన్ ఇవ్వడానికి రూ.5వేలు, లంచం అడిగారు. రైతులు రూ.4వేలకి ఇస్తామని చెప్పి గొడవ చేశారు. ?ఈ విషయమై ఎఇ, ఎండిఇ లైన్మెన్ మునీర్ వాళ్లకు మా బాధ విన్నవించినా వారు పట్టించుకోవడం లేదని, ఒక రోజు కలెక్షన్ తీసేశారే తప్ప దానిపైన ఎలాంటి యాక్షన్ తీసుకోలేదు. వెంటనే లైన్మెన్ లపై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ ఇ, డిఇ అధికారులకు రైతులు కోరారు.



బీజేపీలో భారీ చేరికలు

వివిధ పార్టీల నుండి యువకులు





అందోల్, అక్టోబర్ 11, వార్త దీపిక న్యూస్ :

చౌట్కూర్ మండలం శివంపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ చేరికల కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చంటి ప్రభు ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. జహీరాబాద్ మాజీ ఎంపీ, తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు బీబీ పాటిల్, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిలు హాజరై హాజరయ్యారు. పార్టీలో చేరిన యువకులకు కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీ బీబీ పాటిల్ మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గంలో ప్రస్తుతం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ నియోజకవర్గ అభివృద్ధికి ఆశించిన స్థాయిలో కృషి చేయలేదని విమర్శించారు. ప్రజలకు హామీలు ఇస్తూ, మాటలతో కాలం గడపడం తప్ప నియోజకవర్గంలో కనీస అభివృద్ధి కూడా జరగని పరిస్థితి ఉందని అన్నారు. రహదారుల పరిస్థితిని పరిశీలిస్తే అభివృద్ధి ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా అర్థమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చంటి ప్రభు మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని, వైద్య సేవల్లో నిర్లక్ష్యం ఉండకూడదని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో 2029 ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందోల్ నియోజకవర్గంలో కూడా బీజేపీ జెండా ఎగురవేయడానికి యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాశేకర్ రెడ్డి, జిల్లా నాయకులు జగదీశ్వర్ పాటిల్, జిల్లా కార్యదర్శి భూమన్న, బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షులు బొర్రా ప్రవీణ్ యాదవ్, యువమోర్చా రాష్ట్ర కోశాధికారి నరేంద్ర దేశ్‌పాండే, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు బుట్టో, లేబర్ సెల్ కన్వీనర్ నాయకోటి యాదగిరి, ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్ పటంగి సత్యనారాయణ, అందోల్ అసెంబ్లీ లీగల్ సెల్ కన్వీనర్ కలాలి వినోద్ కుమార్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తెలుగు సాయి తేజ, యువ న్యాయవాది చంటిక దేవిక పాల్గొన్నారు. కిసాన్ సెల్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సార రాజు, చౌట్కూర్ మండల ఉపాధ్యక్షులు శ్రీ ముకుందం, ప్రవీణ్ రెడ్డి, ప్రభు కుమార్, సాయి, వెండికోల శివ, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చీమల్ దారి గ్రామంలో సేవా సంకల్ప అభియాన్

కొండాపూర్, అక్టోబర్ 11, వార్త దీపిక న్యూస్ :

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు జరుగుతున్నా అందులో భాగంగా ఆదివారం సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా నవపేట్ మండలం చీమలదారి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్, జిల్లా నాయకులు పాండుగౌడ్, శ్రీధర్ రెడ్డి, వివేకానంద రెడ్డి, బండారం భద్రేశ్వర్, కౌన్సిలర్ అనిల్ కుమార్, సందీప్ కుమార్, విజయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా బతుకమ్మ సంబరాలు



సంగారెడ్డి, అక్టోబర్ 11, వార్త దీపిక న్యూస్ :

పట్టణంలోని అంబేద్కర్ ఒకేషనల్ కాలేజ్ విద్యాసంస్థల్లో ఫౌండర్ అండ్ చైర్మన్ తారసింగ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థినులు, విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు, ఆటపాటలతో విద్యాసంస్థ ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో నింపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ తారసింగ్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి ప్రేమ, మహిళల ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. భావితరాలకు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని అందించడంలో వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. డైరెక్టర్ ధరాసింగ్ మాట్లాడుతూ స్థానిక పూలతో బతుకమ్మను రూపొందించడం ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటిచెబుతుందని, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల యాజమాన్యం, అకడమిక్ కౌన్సిలర్లు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. వేడుకలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

TGTEL/26/A5513
వార్త దీపిక

సెలువుల్లో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ఎస్ఐ. మధుసూదన్ రెడ్డి

సంగారెడ్డి అక్టోబర్ 11, వార్త దిపీక న్యూస్ :

దసరా పండుగ సెలవుల నేపథ్యంలో ప్రజలు ప్రయాణాలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి సూచించారు. పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని, చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరిగి విషాదం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పండుగ సెలవుల్లో పిల్లలు చెరువులు, కుంటలు, కాలువలు, బావులు, ఈత కొలనుల వద్దకు ఒంటరిగా వెళ్లకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని ఈతకు వెళ్లే సమయంలో పెద్దలు తప్పనిసరిగా తోడుండాలని, నీటి లోతు తెలియని ప్రాంతాల్లోకి దిగకుండా చూడాలని తెలిపారు. పండుగల సందర్భంగా ప్రయాణాలు చేసేవారు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారని, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని స్పష్టం చేశారు. అతివేగం, ర్యాష్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ప్రజలందరూ పోలీసుల సూచనలు పాటిస్తూ వ్యక్తిగత భద్రతకు, కుటుంబ సభ్యుల రక్షణకు ప్రాధాన్యతనివ్వాలని దసరా, బతుకమ్మ పండుగలను ప్రజలందరూ సంతోషంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రజలకు ఎస్సై విజ్ఞప్తి చేశారు.



జిల్లాల ఏర్పాటుకు పదేళ్లు

వికారాబాద్, అక్టోబర్ 11, వార్త దిపీక న్యూస్ :

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కొత్త జిల్లాల ఏర్పాటు జరిగి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రమైన వికారాబాద్ లో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ క్యాంపు కార్యాలయం ప్రతినిధులు వెల్లడించారు. నియోజకవర్గంలో పాటు వికారాబాద్,పరిగి,కొడంగల్ నియోజకవర్గాల నుండి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.వికారాబాద్ లోని ఎన్టీఆర్ చౌక్ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, అనంతరం పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తో పాటు పలువురు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొంటున్నట్లు వెల్లడించారు జిల్లా ఏర్పాటు సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ

ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి అక్టోబర్ 11, వార్త దిపీక న్యూస్ :

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని, పట్టణంలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని 37వ వార్డులో కౌన్సిలర్ జలేందర్ ఆధ్వర్యంలో చేపట్టనున్న యూజీడీ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) పనులను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి విషయంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వార్డుల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు మొదటి ప్రాధాన్యతనిస్తూ వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణ అభివృద్ధి కోసం రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. అయితే, ఆ నిధుల్లో కేవలం రూ.22 కోట్ల విలువైన పనులు మాత్రమే జరిగాయని, మిగిలిన నిధులను ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. పట్టణ అభివృద్ధి కోసం గతంలో మంజూరైన మిగిలిన నిధులను తిరిగి మంజూరు చేసి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పట్టణ ప్రజలకు అవసరమైన డ్రైనేజీ, రహదారులు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను



నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత, కాసాల బుచ్చిరెడ్డి, నాగరాజు గౌడ్, పల్లె సంజీవరావు, కౌన్సిలర్లు కొత్తపల్లి శ్రీకాంత్, దశరథ్ రెడ్డి, జాఫర్, సురేష్, నాయికోటి నవీన్, శ్రీకాంత్, వార్డు సభ్యుడు జీవీ వసంత్ తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వాలు కేవైసీ, షీ లీప్ యాప్ లో నమోదు చేయాలి

కోహీర్, అక్టోబర్ 11, వార్త బిపీక న్యూస్ :

నేల తల్లి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ మండల సమాఖ్యలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ మీటింగ్ చైర్మెన్ డి. చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫామ్ ఎపిఎం. శివకుమార్ సార్ మాట్లాడుతూ ఫార్మర్ ప్రొడ్యూసర్ సంఘాల సభ్యత్వాలు అన్ని సంఘాలు ఈ కేవైసి చేసి, షి లీప్ యాప్ లో నమోదు చేసుకొని, ఉత్పత్తులు వ్యాపారాలు పెంపొందించుకోవాలని వివరించారు. ఆగ్రో కంపెనీ గోదాంలు నిర్మాణాలు త్వరలో పూర్తి చేయాలని, అకౌంటెంట్ ను నియమించుకొని, మండలంలో జీవనోపాధి సర్వీస్ సెంటర్ ఖానాపూర్ లో ప్రారంబించాలని, అందుకు ప్రత్యేక సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఖానాపూర్, మాచిరెడ్డి పల్లి, సజ్జపూర్, బదేంపేట లో నిర్వహించడం జరుగుతుందన్నారు. పుస్తక నిర్వహణ చేసి ఆడిట్ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయం, సి సి లు, క్లస్టర్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ లు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా తపాలా వారోత్సవాలు



సంగారెడ్డి, అక్టోబర్ 11, వార్త బిపీక న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోస్టల్ డివిజన్ పరిధిలో జాతీయ తపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 9 నుండి 15 వరకు ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పి బి. అంబేద్కర్ రాజు తెలిపారు. ఈ నెల 9 న వరల్డ్ పోస్ట్ డే ను జరిపారు. నేషనల్ పోస్టల్ వీక్ ను పురస్కరించు కొని సంగారెడ్డి జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా జహీరాబాద్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బి. రత్నయ్య ఆధ్వర్యంలో చరాకుపల్లి సబ్ ఆఫీస్ పరిధిలోని ఖాసింపూర్ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో 'డాక్ చౌపాల్ ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ ఇన్స్పెక్టర్ బి. రత్నయ్య మాట్లాడుతూ పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉన్నటువంటి వివిధ పొదుపు పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఒకేరోజు 150 పొదుపు ఖాతాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖాసింపూర్ సర్పంచ్ బి.రవి, ఉప సర్పంచ్ రమేష్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే సంగారెడ్డి సబ్ డివిజన్ కింద కొడిపల్లి సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని ఎల్మకన్న బ్రాంచ్ పోస్టాఫీస్ లో "తపాలా సేవల సమీకృత సమ్మేళనం" ప్రోగ్రాం నిర్వహించినారు. సబ్ డివిజన్ ఏఎస్పి వెంకన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పి వెంకన్న మాట్లాడుతూ పోస్టల్ సేవలు గురించి ప్రజలకు వివరంగా వివరించారు. డి సి డి పి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివ లీల



సతీష్ , గ్రామ సెక్రటరీ, సంగారెడ్డి ఐపిపిబి సీనియర్ మేనేజర్ వెంకట్రావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవింగ్ ఖాతాలు 282 ఓపెన్ చేశారు. గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. అదే విధంగా జహీరాబాద్ మండల పరిధిలో నీ గుడ్ పల్లి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో డాక్ చౌపల్ మీటింగ్ నిర్వహించి 60 పొదుపు ఖాతాలను ప్రారంభించారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోనీ గొట్టిముక్కుల బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో ఒకేరోజు 135 ఖాతాలు ప్రజలు ఓపెన్ చేసుకున్నారు. సిరిపురం సబ్ పోస్టాఫీసు లో డి సి డి పి అవగాహన సమావేశం నిర్వహించారు.పోస్టల్ ఎస్పి ఆదేశాల మేరకు ఆర్ సి పురం సబ్ డివిజన్ పరిధిలో కూడా వారోత్సవాల సందర్భంగా బి వో మేళా లు నిర్వహిస్తున్నట్లు పోస్టల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ తెలిపారు. ఈ నెల 13న పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ డే, గ్రామీణ తపాల జీవిత బీమా రోజు ను నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని పోస్టల్ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పోస్ట్ మాస్టర్ బి. సాయిలు, జహీరాబాద్ పోస్ట్ మాస్టర్ సుభాష్, మెయిల్ ఓవర్ సీర్ లు శ్రీనివాస్, కిషన్, శంకర్, వీరేశం, యూనుస్, ఉమాకాంత్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, గ్రామీణ డాక్ సేవక్ లు తదితరులు పాల్గొన్నారు.





అప్రకటిత విద్యుత్ కోతలపై రైతుల ఆగ్రహం....

అడవి మామిడిపల్లి సబ్‌స్టేషన్ ముట్టడి.. రహదారిపై బైఠాయించి నిరసన....

రైతుల అరెస్టును తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి..

వార్త దిపీక న్యూస్ :

మాక్లూర్ మండలం లోపంటలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, అప్రకటిత విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని అడవి మామిడిపల్లి గ్రామ రైతులు ఆదివారం ఆందోళనకు దిగారు. విద్యుత్ కోతల కారణంగా పంటలకు సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేసిన రైతులు సబ్‌స్టేషన్‌ను ముట్టడించి తమ నిరసననుతెలియజేశారు.పంటలకు అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. రైతుల నిరసనతో రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో పోలీసులు ఆందోళన చేస్తున్న రైతులను అరెస్టు చేశారు.రైతుల అరెస్టుపై జీవన్ రెడ్డి ఆగ్రహం.అడవి మామిడిపల్లిలో విద్యుత్ కోతలకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన రైతులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపిన రైతులను అరెస్టు చేయడం సరికాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలివ్యవసాయ రంగానికి విద్యుత్ ఎంతో కీలకమని, సరైన సమయంలో విద్యుత్ సరఫరా లేకపోతే పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని, అప్రకటిత విద్యుత్ కోతలను తక్షణమే నివారించాలని డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే గుర్తించి పరిష్కరించాలని కోరారు.సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా కాలయాపన చేయడం సరికాదని జీవన్ రెడ్డి పేర్కొంటూ, రైతుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంతో పాటు అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

దేవి అలంకరణలో మెరిసిన చిన్నారి జ్ఞానిత గౌడ్....!

దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి వేషధారణలో ఆకట్టుకున్న కుంట జ్ఞానిత గౌడ్....

వార్త దిపీక న్యూస్ :

ఆర్మూర్: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ (కోటార్మూర్) ప్రాంతంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతోకొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కోటార్మూర్‌కు చెందిన కుంట వర్ష--కిరణ్ గౌడ్ దంపతుల కుమార్తె కుంట జ్ఞానిత గౌడ్ చిన్నారి అమ్మవారి అలంకరణలో దర్శనమిచ్చి ఆకట్టుకుంది.దేవీ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో చిన్నారిని అమ్మవారి రూపంలో అందంగాఅలంకరించడంతో ఆ రూపంచూపరులను ఆకర్షించింది. అమ్మవారి వేషధారణలో చిన్నారి జ్ఞానిత గౌడ్ ముద్దులొలికే రూపం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిన్నారిని దేవి రూపంలో అలంకరించడం కుటుంబ సభ్యుల్లో ఆనందాన్ని నింపింది



Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984